@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం 15, ఫిబ్రవరి 2024 | పేజీలు: 04

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి



- వెంటనే వస్తానని అంటున్నాడు.. రా.. బిడ్డ ఎట్ల వస్తవో..?
- కంచర గాడిదను ఇంటికి పంపి రేసు గుర్రాన్ని తెచ్చారు!
- కేసీఆర్.. పదేళ్లుంటా.. నీకు చేతనైతే వెంట్రుక పీకి చూడు
- ఆయన పని ఖతం.. మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- ఏ దారీ లేక నీళ్ల దారి..
- కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్..

## ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లపాలు ఇందిరమ్మ రాజ్యం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 14:

**వచ్చే పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా** ఉంటానని, ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్ల పాటు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్‌కు సూటిగా సవాలు విసురుతున్నానని, చేతనైతే ఒక్క వెంట్రుక పీకి చూడాలని సవాల్ విసిరారు. ఆయన వెంటనే అధికారంలోకి వస్తా అంటున్నాడని.. రా.. బిడ్డ ఎట్ల వస్తవో..? ఇక్కడే ఉంటా.. నీ సంగతేందో చూస్తానని వ్యాఖ్యానించారు. మిగతా 2లో..





## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

- మీడియా పాయింట్‌లో మాట్లాడనివ్వలేదని ఆగ్రహం
- చీఫ్ మార్షల్‌తో ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ వాగ్వాదం
- స్పీకర్‌తో మాట్లాడి వస్తానని వెళ్లి తిరిగిరాని మార్షల్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 14:

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. బుధవారం సభ నుంచి వాకౌట్ చేసి మాట్లాడేందుకు మీడియా పాయింట్‌కు రాగా.. పోలీసులు, మార్షల్స్ బారికేడ్లు అడ్డుపెట్టారు. సభ జరుగుతుండగా ఇక్కడ మాట్లాడొద్దనే నిబంధన ఉందని చెప్పారు. దీంతో విపక్ష ఎమ్మెల్యేలంతా అక్కడే బైఠాయించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ నిరసనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కొత్త రూల్స్ ఏమిటంటూ హరీశ్, కేటీఆర్ వాగ్వాదానికి దిగారు. మిగతా 2లో..





## వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

- తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ
- పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు

వివరాలు 02లో..



## కొనసాగుతున్న బదిలీల పర్వం

- మరో 74మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీ

3



## బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు

- ఖరారు చేసిన కేసీఆర్..
- నేడు నామిషన్ దాఖలు..

వివరాలు 02లో..

## రాజ్యసభకు రేణుక అనిల్‌కుమార్..



- నేడు నామినేషన్ దాఖలు చేయనున్న అభ్యర్థులు
- ఇప్పటికే ఎమ్మెల్సీలుగా బల్మూరి వెంకట్, మహేశ్‌గౌడ్
- లోక్‌సభ ఎన్నికల ముంగిట వ్యూహాత్మక ఎంపిక

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 14:

కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి, రాష్ట్ర యూత్‌కాంగ్రెస మాజీ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. వీరిద్దరూ గురువారం నామినేషన్లను దాఖలు చేయనున్నారు. తెలంగాణలో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా.. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం మేరకు రెండు సీట్లు దక్కుతాయి. దీంట్లో ఒక దానిని ఏఐసీసీ కోటాలో ఉంచారు. మరో సీటుకు పార్టీ సీనియర్ నేతలు చిన్నారెడ్డి, వి.హన్మంతరావు లాంటి వారు పోటీపడ్డారు. అయితే.. లోక్‌సభ ఎన్నికల ముంగిట సామాజిక సమతూకాన్ని పాటించాలని అధిష్ఠానం నిర్ణయించింది. దాంతో కమ్మ సామాజిక వర్గం నుంచి రేణుకాచౌదరిని, యాదవ కమ్యూనిటీ నుంచి అనిల్ కుమార్ యాదవ్‌ను అభ్యర్థులుగా ఖరారు చేసింది. ఈ క్రమంలో అధిష్ఠానం తన చేతిలో ఉన్న ఏఐసీసీ కోటా సీటును కూడా త్యాగం చేసింది. ఈ నిర్ణయంతో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు.. నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, వరంగల్, మిగతా 2లో..

## చేతకాకుంటే రాజీనామా చెయ్!

- నేను సీఎం అయి.. సమస్య వెంటనే పరిష్కరిస్తా
- ఎవరు ఎన్నేళ్లు పదవిలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారు
- కాళేశ్వరంతో ప్రయోజనం 20లక్షల ఎకరాలకు : హరీశ్



హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ -పిబ్రవరి 14:

'చిన్న లోపాన్ని ఎత్తి చూపుతూ పదేపదే మమ్మల్ని దూషించడం కాదు.. నీకు చేతగాకుంటే రాజీనామా చెయ్.. నిపుణులతో చర్చించి మేడిగడ్డ సమస్యను పరిష్కరించడం చేతకాదని చెప్పి.. ఆ పదవి నుంచి దిగు.. నేను సీఎం అవుతా.. వెంటనే పరిష్కరించి చూపిస్తా..' అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి, బీఆర్ఎస్ మిగతా 2లో..



## టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

- ఒక్కరోజే బస్సుల్లో 65లక్షల మంది ప్రయాణం

2

## ఢిల్లీ శివార్లలో టెన్షన్ టెన్షన్..

- రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం

2






## సివిల్స్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

- ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సి నోటిఫికేషన్ విడుదల

2

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596



## అమర జవాన్ల వీరమరణం వృధా కాదు

- యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ల వీర మరణం వృధా కాదని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు. మాతృభూమి రక్షణ కోసం సుమారు 4 ఏళ్ల కిందట ఫిబ్రవరి 14న పుల్వామా బాంబుదాడిలో సిఆర్పిఎఫ్ జవాన్లు వీర మరణం పొందారని అన్నారు. వీర మరణం పొందిన సైనికులను స్మరించుకుంటూ యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొబ్బూరు నవీన్ ఫౌండేషన్ చైర్మన్ సాయి తేజ సభ్యులు నందిమల్ల శ్రీకాంత్ కురుమూర్తి చందు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి 14:

బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా ఖమ్మం నగరానికి చెందిన వద్దిరాజు రవిచంద్ర (60) పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. తెలంగాణ శాసనసభలో బీఆర్ఎసకు ఉన్న బలం ప్రకారం ఆ పార్టీకి ఒక రాజ్యసభ స్థానం దక్కనుంది. దాంతో పార్టీ పెద్దలతో, ముఖ్యులతో చర్చించి కేసీఆర్ వద్దిరాజు పేరును ఖరారు చేశారు. అభ్యర్థిత్వం ఖరారైన నేపథ్యంలో ఆయన గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మున్నూరుకాపు(బీసీ) సామాజిక వర్గానికి చెందిన వద్దిరాజు రవిచంద్ర 2019లో బీఆర్ఎసలో చేరారు. అప్పటి రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాశ్ లోక్‌సభకు ఎన్నిక కావటంతో ఇంకా రెండేళ్ల గడువున్న ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించగా వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవకాశం ఇచ్చారు. ఆ సమయంలోనే మళ్లీ రాజ్యసభ సభ్యుడిగా తిరిగి అవకాశం ఇస్తానని వద్దిరాజుకు హామీ ఇచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ 2తో ఆయన పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఇంతకు ముందే ఆయనకిచ్చిన మాటప్రకారం కేసీఆర్ వద్దిరాజుకు టికెట్ ఖరారు చేశారు. తనకు మరోసారి రాజ్యసభ స్థానం కల్పించినందుకుగాను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో బుధవారం వద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి14:

టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి. ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

## వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి14:

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది.జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామినిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

అసెంబ్లీకి రావడానికి అయితలేదు కానీ.. కేసీఆర్ నల్లగొండకు పోయిండని ఆయన మాటల మాయలో పడొద్దని సూచించారు. పోలీసు శాఖలో శిక్షణకు ఎంపికైన 13,445 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలిచ్చే బర్రెను కాదని దున్నపోతును గెలిపించారని నల్లగొండ సభలో కేసీఆర్ అన్నారని, కానీ.. ప్రజలు కంచర గాడిదను ఇంటికి పంపి రేసు గుర్రాన్ని గెలిపించారని, ఏ పోటీకెళ్లినా ఈ రేసు గుర్రానిదే గెలుపని పేర్కొన్నారు. "అసెంబ్లీలో చర్చకు రాలే. నీళ్ల మీద చర్చ అంటే రాలే. నిధుల మీద చర్చ అంటే రాలే. నియామకాలపై మాట్లాడదామంటే రాలే. కానీ నల్లగొండకు పోయి బీరాలు పలికిండు. పొంకనాలు కొడుతున్నారు. ఈ రోజు అసెంబ్లీలో ఓ అటెండర్ నాతో మాట్లాడాడు. సార్ ఎల్బీ స్టేడియంలో ఒక్క మాట మీరు చెబితే వింటా అన్నాడు. కంచర గాడిదను ఇంటికి పంపి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారని చెప్పండి అన్నాడు. ఆ కంచర గాడిదకు మళ్లీ అధికారం అన్నది కలలో మాట అన్న సంగతి మీరు చెప్పాలి సార్ అని కోరాడు. ఆ అటెండర్‌కు ఉన్న ఇంగిత జ్ఞానం సీఎంగా పనిచేసిన చంద్రశేఖర రావుకు లేదు. ఆయన మళ్లీ వస్తాడంటా. నడవడానికే వస్తలేదంటివి, వీల్ చైర్‌లో తిరుగుతున్నా అంటున్నావు. ఎట్లొస్తావని నేను అడుగుతున్నా" అని రేవంత్ అన్నారు.

మోకాళ్ల మీద కొట్టి లాక్‌పలో వేస్తారు

కేసీఆర్ మళ్లీ రావాలనుకున్నా.. పోలీస్ నౌకరీ వచ్చిన ఈ పిల్లలు ఊరుకోరని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. శిక్షణ తర్వాత రాష్ట్రమంతా ఈ యువకులే ఉంటారని, తెలంగాణను దోచుకున్న నిన్ను, కుటుంబం కోసం తెలంగాణను బలిచ్చిన కేసీఆర్‌ను.. ఈ పిల్లలు లాఠీలతో మోకాళ్ల చిప్పల మీద కొట్టి లాక్‌పలో వేస్తారని అన్నారు. ఇంతకాలం వాళ్ల చేతిలో పెత్తనం లేదని.. ఇకనుంచి ఎట్లా తిరుగుతవో తిరగాలని సవాల్ విసిరారు. "సచ్చిన పామును సంపనీకి మాకేమైనా పిచ్చా. నీ పనైపోయింది. ఖేల్ ఖతం. దుకాణ్ బంద్. దీంతో చిన్నగా సానుభూతి కథ మొదలుపెట్టిండు. సావు నోట్ల తలపెట్టి తెలంగాణ సాధించిన అని చెబితే చూడలేదు కాబట్టి పిల్లలు నిజమే అనుకున్నారు. ఇవాళ నీ డ్రామాలు చూసిన్రు. ఉత్తప్పుడు బాగనే నడుస్తుండు. మీటింగ్‌కు రాగానే వీల్ చైర్‌లో కూసుంటుడు" అని సీఎం వ్యాఖ్యానించారు. "తెలంగాణ ఏర్పడిన వెంటనే కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్న కేసీఆర్.. తెలంగాణ పిల్లలు ఏం పాపం చేశారని 30 లక్షల మంది 3,650 రోజుల పాటు ఉద్యోగాలకు ఎదురుచూసేలా చేశావ్? మేం ఉద్యోగాల దిశగా ఆలోచన చేస్తుంటే కాళ్లల్లో కట్టెపెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నావ్? అడుగుతున్నా. ఇప్పటికైనా మీకు అర్థం కాలేదా? మీ కుటుంబాన్ని తెలంగాణ సమాజం బహిష్కరించింది" అని అన్నారు. కేసీఆర్ పదేళ్లు ఉండి తెలంగాణకు రావాల్సిన నీళ్లు తీసుకురాలేదని. కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టలేదని రేవంత్ పేర్కొన్నారు. కృష్ణాలో నీటి వాటాలపై ఆయన పెట్టిన సంతకాలు తెలంగాణ ప్రజల పాలిట మరణ శాసనాలు అయ్యాయని, గుదిబండలుగా మారాయని రేవంత్ విమర్శించారు. అయినా, కేసీఆర్ మళ్లీ నీళ్ల అంశాన్నే ఎత్తుకుంటున్నాడని.. ఏ దారి లేక నీళ్లదారి పట్టిండని.. నల్లగొండలో సభ పెడితే యువకులు గుడ్లు, టమాటాలు విసిరారని.. పోలీసులు ఉండడంతో కేసీఆర్ వీపు చింతపండు కాలేదని అన్నారు. ఢిల్లీకి పోయి కొట్లాడదామంటే మాత్రం ఇంటి నుంచి బయటకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఆయనకు చేతకాకపోతే, పక్కన పడేసి ఉంటే తానే కొట్లాడి నీళ్లు తెచ్చేవాడినన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు రోజు కేసీఆర్ చీకటి మిత్రుడు జగన్ వందలాది మంది పోలీసులను సాగర్ మీదికి పంపించారని.. వారిని వెనక్కు పంపేందుకు ప్రధాని మోదీ సీఆర్‌పీఎఫ్ పంపాడని పేర్కొన్నారు. ఎన్నికల్లో సెంటిమెంట్‌తో నెగ్గాలని కేసీఆర్ చూస్తే తెలంగాణ సమాజం తిప్పికొట్టి బొందపెట్టిందని రేవంత్ వ్యాఖ్యానించారు. పంజాబ్‌లో గంజాయి, డ్రగ్స్‌తో యువత నిర్వీర్యమైందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణను కబళించేందుకు గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నాయని ఎన్ని పట్టుకున్నా, ఎంత ప్రయత్నం చేసినా ఇంకా వాళ్లు ఆ దిశగానే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. "మీకు ఒక్కటే మాట చెబుతున్నా. తులసి వనంలాంటి ఈ రాష్ట్రంలో గంజాయి మొక్కలు ఉండొద్దు. రాష్ట్రాన్ని, యువతను నిర్వీర్యం చేసే బలహీనతలు ఉండొద్దు. డ్రగ్స్, గంజాయి పదం పలకాలంటే కాళ్లలో వణుకు పుట్టాలి. కడుపులో చలి జ్వరం జొరబడాలి. తెలంగాణ యువకులంటే సలసల మరిగే రక్తంతో ఉరకలెత్తేవారు. వారు గంజాయి, డ్రగ్స్‌కు బానిసైతే సమాజం నిర్వీర్యమవుతుంది. నియామక పత్రాలు పొందుతున్న మీరంతా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను సమూలంగా నాశనం చేస్తామని ప్రమాణం చేయండి" అని రేవంత్ కోరారు.

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేలను ఆపే హక్కు మీకు లేదని.. ఆర్డర్ కాపీ ఉంటే చూపించాలని, లోపల మైక్ ఇవ్వరు.. బయట కూడా ఆపుతారా? ఇంత అప్రజాస్వామికమా? అసెంబ్లీ ప్రాంగణంలోనే ఎమ్మెల్యేలను అడ్డుకుంటారా? అని కడియం శ్రీహరి, ప్రశాంత్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితర ఎమ్మెల్యేలతో కలిసి వారు నిలదీశారు. "మీడియా పాయింట్ వద్దకు వెళ్లి మాట్లాడొద్దని కొత్తగా ఏదైనా నిబంధన పెట్టారా? బులెటిన్ ఇవ్వలేదు, సభ్యులకు సమాచారం లేదు. పదేళ్లు నువ్వే ఉన్నవ్ కదా.. కాంగ్రెస్ వాళ్లు ఇక్కడ మాట్లాడలేదా? మేం అలాంటి నిబంధన ఏమైనా పెట్టామా?" అంటూ చీఫ్ మార్షల్‌ను ప్రశ్నించారు. సభకు సమాంతరంగా మీడియా పాయింట్‌లో మాట్లాకూడదు కాబట్టి అడ్డుకుంటున్నామని ఆయన చెప్పడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అక్కడే బైఠాయించి నినాదాలు చేశారు.

ఆర్డర్ కాపీ చూపాలంటూ పట్టుబట్టడంతో.. స్పీకర్‌తో మాట్లాడి వస్తానని లోపలికి వెళ్లిన చీఫ్ మార్షల్ తిరిగి రాలేదు. కొంతసేపు నిరసన తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు. కాగా, ఇదేనా ప్రజాపాలన అంటే? అంటూ హరీశ్ విమర్శలు గుప్పించారు. విపక్షాల గొంతు అణిచివేసేందుకు అధికార పక్షం కుట్ర చేస్తోందంటూ.. అసెంబ్లీ వద్ద పోలీసులు, మార్షల్స్‌తో వాగ్వావాదానికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో ఉంచారు. ఎన్ని రోజులైనా మాట్లాడండి అవకాశం ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. తాము మాట్లాడితే తట్టుకోలేక సభలో, బయటా అడ్డుకున్నారని, ఆయన చెప్పేదొకటి చేసేదొకటని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. సీనియర్ ఎమ్మెల్యే, దళిత నాయకుడైన కడియం శ్రీహరిపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలనిపల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒక సభ్యుడు మాట్లాడుతుంటే 20 సార్లు మైక్ కట్ చేశారని.. కొత్త సభ్యులు మాట్లాడుతుంటే రెచ్చగొట్టేలా చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ భావ దారిద్ర్యంలో ఉందని, సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని, ఆయనకు తెలంగాణకు ఏం సంబంధం అని పల్లా ప్రశ్నించారు. కేసీఆర్ ప్రతిపాదించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించిందని, అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చి తమ గొంతు నొక్కుతున్నారని విమర్శించారు.

## చేతకాకుంటే రాజీనామా చెయ్..!

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు సవాల్ విసిరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నిర్మాణాల్లోనూ సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు. కాళేశ్వరం పరిధిలో ఎన్నో ప్రాజెక్టులున్నా.. మేడిగడ్డలో ఒకటి రెండు పిల్లర్లు కుంగిపోతే.. దాన్నే చూపించి మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 'మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావులకు మేడిగడ్డ అప్పగిస్తా.. దాన్ని బాగుచేసే బాధ్యత తీసుకుంటారా..?' అని అసెంబ్లీలో సీఎం రేవంత్ విసిరిన సవాల్‌కు స్పందనగా... రేవంత్ దిగిపోతే తాను సీఎం అయి పరిష్కరిస్తానని హరీశ్ వ్యాఖ్యానించారు. పదేళ్లపాటు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ వ్యాఖ్యలకు... ఎవరు ఎన్నేళ్లు సీఎం పదవిలో ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని, అంతా బాగుంటే మళ్లీ ఆశీర్వదిస్తారని, ఒకవేళ పాలన బాగోలేకుంటే జనమే బండకేసి కొడతారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీళ్లు లేక పంటల సాగుకు ఇబ్బంది ఏర్పడుతుందని, బురద రాజకీయం మాని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ఎంత తక్కువచేసి మాట్లాడినా అది ముమ్మాటికి తెలంగాణకు వరదాయిని అని పేర్కొన్నారు. లోయర్ మానేరు నుంచి సూర్యాపేట దాకా చెరువులు నిండి భూమిలో ఊటలు పెరగడం, కూడవెల్లి వాగు పొంగినా.. హల్దీ వాగు దుంకినా, అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక్, మల్లన్న, కొండపోచమ్మ సాగర్‌లు నిండినా అది కాళేశ్వరం వల్లేనని, దాన్ని చెప్పకుండా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల అంచనా వ్యయం పెంచారని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని వెల్లడించారు. కాళేశ్వరం విషయంలో జలాశయాల సామర్థ్యం పెంచామని, కొత్త జలాశయాలు ప్రతిపాదించామని, జలాశయాల సామర్థ్యాన్ని పెంచినందున భూసేకరణ, పునరావాసం కోసం అదనంగా ఖర్చు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తట్ట మట్టి ఎత్తకుండానే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనా విలువ రూ.17వేల కోట్ల నుంచి రూ.40వేల కోట్లకు ఎందుకు పెరిగిందో చెప్పాలనిడిమాండ్‌చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోతే దాన్ని పరిష్కరించకుండా.. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టునే బద్నాం చేసేలా కాంగ్రెస్ దుష్ట పన్నాగం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. రాజకీయ లబ్ధికోసమే కాంగ్రెస్ సర్కారు ఇలా చేస్తోందన్నారు. విచారణకు తాము సిద్ధమని, ఈ ఘటనకు బాధ్యులెవరైనా ఉంటే శిక్షించాలని, టెక్నికల్ సమస్య తెలుసుకొని పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కడెంవాగు, సింగూరు డ్యామ్, ఎల్లంపల్లి, సాత్నాల ప్రాజెక్టులు కూడా కొట్టుకుపోయాయని, పుట్టగండి ప్రాజెక్టు ప్రారంభించగానే కొట్టుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో పోలవరం దయాఫ్రంవాల్, రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కూడా కొట్టుకుపోయిందని, ఇలాంటి ఘటనలకు కారణమైన వారిని శిక్షించి, పునరుద్ధరించి, రైతులకు న్యాయం చేశారని వెల్లడించారు. మొత్తం కాళేశ్వరం పరిధిలోని ప్రాజెక్టుల ద్వారా 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా ప్రయోజనం అందిందని, దానిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ పనులు పూర్తి చేయక, నీళ్లు ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చాక అన్నీ పూర్తిచేసి నీళ్ళు అందించామని హరీశ్ తెలిపారు.

## రాజ్యసభకు రేణుక, అనిల్‌కుమార్..

(మొదటి పేజీ తరువాయి..)



నిజామాబాద్ జిల్లాల్లో ఉన్న కమ్మ సామాజిక వర్గ ఓటర్లను ఆకట్టుకునే అవకాశాలున్నాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా ఎన్ఎసయూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు అవకాశం కల్పించిన అధిష్ఠానం.. ఇప్పుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు ఎంపిక చేసింది. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే..! దీన్ని బట్టి బీసీ సామాజిక వర్గంతోపాటు.. యువతకు ప్రాధాన్యమిస్తున్నామనే సంకేతాన్ని అధిష్ఠానం పంపింది.

ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు

అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉన్న రేణుకాచౌదరి.. పార్టీలో ఫైర్‌బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. టీడీపీ నుంచి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్(ప్రస్తుతం జీహెచ్ఎంసీ) కార్పొరేటర్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రేణుకాచౌదరి.. ఆ తర్వాత అదే పార్టీ తరఫున 1986లో రాజ్యసభకు ఎంపికయ్యారు. దేవగౌడ ప్రభుత్వంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిగా సేవలందించారు. ఆ తర్వాత టీడీపీని వీడి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె.. వరుసగా 1999, 2004 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. మన్మోహన్ మంత్రి వర్గంలోనూ పనిచేశారు. 2009లో ఖమ్మం నుంచి ఓటమిపాలైన రేణుకాచౌదరి.. 2012లో రాజ్యసభకు ఎంపికై.. 2018 వరకు కొనసాగారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం సీటును ఆశిస్తున్న రేణుకకు అనూహ్యంగా రాజ్యసభ స్థానం దక్కింది. రాజ్యసభ అభ్యర్థిగా రేణుక ఎంపికైన నేపథ్యంలో.. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆమె నివాసానికి వెళ్లి, అభినందించారు.

తనదైన ముద్ర వేసిన అనిల్

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పని చేసిన అనిల్‌కుమార్ యాదవ్.. వివిధ అంశాలపై మెరుపు ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి, తనదైన ముద్ర వేశారు. రాష్ట్రంలో అధికారం లేక.. హైదరాబాద్ నగరంలో ఉనికిలేని పరిస్థితుల్లో పార్టీ తరపున ఉద్యమాలకు పెద్ద దిక్కుగా నిలిచారు. 2018 ఎన్నికల్లో పార్టీ తరపున ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీచేసి, ఓటమిపాలయ్యారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో అనిల్ కుమార్‌యాదవ్.. ఆయన తండ్రి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్‌లకు మొదటి నుంచీ సాన్నిహిత్యం ఉంది. రాజ్యసభ అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన తర్వాత ఆయన.. నేరుగా సీఎల్పీ కార్యాలయానికి వెళ్లి.. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తనకు రాజ్యసభ అవకాశం వస్తుందని అస్సలు ఊహించలేదన్నారు. కష్టపడేవారికి పార్టీలో గుర్తింపు దదక్కుతుందనదానికి తానే ఉదాహరణ అన్నారు. తనను వరించిన పదవి యూత్‌కాంగ్రెసకు గుర్తింపు అన్నారు. కాగా.. యాదవ సామాజిక వర్గానికి రాజ్యసభ అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్‌కౌశిక్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ శివార్లలో టెన్షన్ టెన్షన్..

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి14:

దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం కొన సాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో రైతులు నిరసనలు దిగారు. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం ప్రకటించారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దు ప్రాంతానికి రైతులు చేరుకున్నారు. రాత్రంతా రహదారులపైనే ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తగ్గేదిలేదంటున్నారు. బుధవారం రాజధానిలోకి ఎంటర్ అవుతామని రైతు నేతలు స్పష్టంచేశారు. ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న వారికి మద్దతుగా భారీగా రైతులు వస్తారని వార్తల నేపథ్యంలో పోలీసులు బందోబస్తును మరింత పటిష్ఠం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు గ్రామాల వైపు హెవీ వెహికల్స్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రోడ్డుపై కందకాలు తవ్వి వాహనాలను నిలువరిస్తున్నారు. మరోవైపు ఢిల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. హస్తినలో ఆంక్షలతో సాధారణ జనం ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతుల ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. వారి డిమాండ్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని రైతులను కోరారు. మరోవైపు రైతు సంఘాల నేతలను చర్చలకు కేంద్రం ఆహ్వానించింది. వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల నిరసనలపై రియాక్ట్ అయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయని.. వాళ్లు నేరస్థులు కాదన్నారు. అన్నదాతలతో చర్చలు జరపాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. 'ఢిల్లీ చలో' కార్యక్రమానికి సపోర్ట్ చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చింది. రాహుల్ గాంధీ ఢిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

## సివిల్స్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి14:

సివిల్స్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్ వచ్చేసింది. 1,056 ఉద్యోగాల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2024 పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్ లో ఫిబ్రవరి 14న మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రారంభించింది. బుధవారం నుంచి మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న నిర్వహించనున్నారు. దీంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టులకు విడిగా నోటిఫికేషన్ ఇచ్చింది.టిఫికేషన్‌తో పాటు దరఖాస్తు ఫారమ్‌ను కూడా విడుదల చేసింది. దరఖాస్తు చేయడానికి ముందు వన్ టైమ్ రిజిస్ట్రేషన్చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి పొరపాటు జరగకూడదు. దరఖాస్తు చేసుకునే ముందు నోటిఫికేషన్‌ను జాగ్రత్తగా చదవడం అవసరమై ఉంటుంది. పరీక్షకు మూడు వారాల ముందు అడ్మిట్ కార్డ్‌ను విడుదల చేస్తారు.

# రాజ్యసభకు రేణుక చౌదరి

- అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి14:**
తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాలలో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ వంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నామినేషన్లను ధృవీకరించింది. రాజస్థాన్ నుండి సోనియా గాంధీ, బీహార్ నుండి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వి, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హందోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రముఖ రాజకీయ నాయకురాలు, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ నామినేషన్లు వచ్చాయి. 2018లో బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అఖిలేష్ ప్రసాద్ సింగ్, ప్రస్తుతం డిసెంబర్ 5, 2022 నుంచి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంలో సామాజిక న్యాయ శాఖ మాజీ మంత్రి చంద్రకాంత్ హందోరే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. అదనంగా, కాంగ్రెస్ కర్ణాటక నుండి అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్‌లను నామినేట్ చేసింది. మధ్యప్రదేశ్ నుండి అశోక్ సింగ్, తెలంగాణ నుండి రేణుకా చౌదరి, %వీ% అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారయ్యాయి.. నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు ఫిబ్రవరి 15, ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 27న వెల్లడికానున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు గడువు విధించింది ఎన్నికల సంఘం.. ప్రస్తుత రాజ్యసభ ఎంపీల పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది.

## తెలంగాణలో కొనసాగుతున్న
# బదిలీల పర్వం

### మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ



**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి14:**
తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధ వారం మరో 74 మందిని ప్రభుత్వం బదితీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురుపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన ఉత్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లును తెలంగాణ ఆబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

## బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో
# కలిసి పనిచేయలేదు

- బీఆర్ఎస్‌తో కలిసి పని చేయమని కాంగ్రెస్ చెప్పగలరా?
- అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-ఫిబ్రవరి14:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అయితే.. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు. చేయ దు కూడా అని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి, భవిష్యత్ లోనూ పని చేస్తాయి. కలిసి పని చేయ మని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళే శ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని, గతంలో పీసీసీ అధ్యక్షులుగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశార న్నారు. సీఎం తో పాటు, మేడిగడ్డ పర్యటన పిక్నిక్ వెళ్ళి లంచ్ చేసి వచ్చారని, కాళేశ్వరం పర్యటన గతంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి పర్యటించారన్నారు మహేశ్వర్ రెడ్డి. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ పరిశీలించి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిం దని, రాష్ట్ర ప్రభుత్వం కోరితే..48 గంటల్లో కాళే శ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు మహేశ్వర్ రెడ్డి. అంతేకా కుండా.. దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%ెూ%? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలన్నారు మహేశ్వర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పు లపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%ెూ%? అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మం చి పేరు తెచ్చుకోవాలన్నారు మహేశ్వర్ రెడ్డి. ప్రజల మధ్యపెట్టే మోసపూరిత బడ్జెట్ అని, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారన్నారు.

# 18న అచ్చంపేటలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) ఆర్.భరత్-ఫిబ్రవరి 14 :**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన భవనంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్ అధ్యక్షతన అచ్చంపేట తాలూకా గిరిజన సేవా సంఘం మరియు గిరిజన ఉద్యోగ సేవా సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి ఈనెల (ఫిబ్రవరి)18 ఆదివారం రోజు న బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు (మహా బాగ్ )అచ్చంపేట పట్టణంలో గిరిజన భవనం మధురానగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు అదేవిధంగా బంజారా జాతికి చెందిన ముఖ్య నాయకులు, జిల్లాస్థాయి అధికారులు, గ్రామస్థాయి నుండి తాలూకా స్థాయి వరకు ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నుండి గిరిజన భవనం వరకు సేవాలాల్ మహారాజ్ ఊరేగింపు కార్యక్రమం తో పాటు భారీ ర్యాలీ ఉంటుంది. కావున అచ్చంపేట తాలూకా బంజారా జాతి అన్నా, తమ్ముళ్లు,అక్క,చెల్లెలు ,బంజారా ఉద్యోగస్తులు , మరియు బంజారా మేధావులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సేవా సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్ , ప్రధాన కార్యదర్శిలు దగ్గ నాయక్,రాజగోపాల్, కార్యనిర్వహ అధ్యక్షులు ఛత్రు నాయక్,కోశాధికారి నాగ నాయక్,ప్రచార కార్యదర్శి భరత్, రూప్లా నాయక్, బంజారా జాతి పెద్దలు హాతిరాం నాయక్, రాములు నాయక్ బిచ్చయ్య నాయక్ మరియు బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి కొత్త ఎంపిడిఓ బి.వేణుమాధవ్



**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి14 పెద్దవంగర:**
మండలానికి నూతన ఎంపిడిఓగా బుదవారం బాధ్యతలు చేపట్టిన బి.వేణుమాధవ్.రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలాల ఎంపి డిఓ కార్యాలయల్లో ఎంపిడివోల బదిలీలు జరిగాయి.ఈ సందర్భంగా పెద్దవం గర మండలానికి చెందిన గత ఎంపిడిఓ ఖమ్మం జిల్లాకు బదిలీ అవ్వగా, పెద్దవం గర మండలానికి నూతన ఎంపీడీవో గా బి.వేణు మాధవ్ బాధ్యతలు తీసుకున్నారు.మండలానికి కొత్తగా వచ్చిన ఎంపిడిఓ వేణుమాధవ్,రివ్యూ మీటింగ్ తీసు కొని మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్ యాప్ అబ్ డేట్ చేయించాడు.గ్రామాలలో ఇంటి పన్నులను వెంటేనే కలెక్షన్లను వేగంగా జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నూతన ఎంపీడీఓగా ఎండీ మసూద్ మోహినొద్దీన్ షరీఫ్

**సంగారెడ్డి, ఫోకస్ న్యూస్ రాయికోడ్ ప్రతినిధి. పి.మధుకర్ రెడ్డి:**
రాయికోడ్ మండల ఎంపీడీఓ గా ఎండీ మసూద్ మోహినోద్దీన్ షరీఫ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ ఎంపీడీఓ గాహాచేసిన జి. వెంకటేశం నల్గొండ జిల్లాకు బదిలీ కావడంతో షరీఫ్ నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం నుండి బదిలీపై రాయికోడ్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు,టిఎలు,పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు నూతన ఎంపీడీఓ కు శాలువలతో సన్మానించి స్వాగతం పలికారు. ఎంపీడీఓ షరీఫ్ మాట్లాడుతూ అందరిని కలుపుని వెళ్తూ మండల అభివృద్ధి కొరకు పాటుపడతానని అలాగే స్పెషల్ ఆఫీసర్లు,ఆయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేస్తూ పనులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేస్తూ, మండలానికి మంచి పేరు తీసుకురావాలని,ఉపాధి హామీ లో కూలీల సంఖ్య పెంచి పనులను పూర్తి చేయాలని ,గ్రామాల సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు,మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మండల అభివృద్ధి కిషకృషి చేస్తానని తెలిపారు.



## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు
# దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రామ్ లాల్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ -జయశంకర్ ఫిబ్రవరి 14**
బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఎంపికకు జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రామ్ లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంలో రెసిడెన్షియల్ విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి రెండు జతల దుస్తులు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలకు ప్రతీ విద్యార్థికి రూ.42 వేలు చెల్లిస్తుందని తెలిపారు. 2024 విద్యా సంవత్సరంలో డేస్కాలర్ విద్యార్థికి రూ.28 వేలు చెల్లిస్తుందన్నారు. ఈ పథకంలో మూడు సంవత్సరాలు పూర్తి అయిన పాఠశాలలు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల కోసం కలెక్టరేట్ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈనెల 19 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

1. డి.ఈ.ఓ/డి ఎస్ ఇ గుర్తింపు ఉత్తర్వుల కాపీ, పాఠశాలల మేనేజ్ మెంట్ వివరములు,
తరగతులవారిగా మొత్తం విద్యార్థుల సంఖ్య, యస్సీ విద్యార్థుల సంఖ్య, గత అయిదు
సంవత్సరములలో 7%ష్ట్ర% తరగతి మరియు 10%ష్ట్ర% తరగతులలో ఉత్తీర్ణత మరియు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత అయిన వారి సంఖ్య.
2. పాఠశాలలోని తరగతి మరియు నివాసగదులు, టాయ్ లెట్స్ మరియు బాత్ రూముల సంఖ్య.
3. కంప్యూటర్ లాబ్ వివరములు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పేర్లు విద్యార్హతలు,పనిచేయు చున్న తేది వివరములు.
4. పాఠశాలలో విద్యార్థుల నుండి తీసుకొను చున్న ఫీజుల వివరములు. (ట్యూషన్ ఫీజు, బోర్డింగ్, దుస్తులు, స్టేషనరీ, బూట్లు మొత్తం రూపాయలు).
5. పాఠశాల ఫీజు డి. ఎ.ఎఫ్. ఆర్. సి(డి ఎఫ్ అర్ సి ) వారు ఆమోదించినదా? లేదా నే వివరాలను సమర్పించాలని ఓ ప్రకటనలో ఆయన కోరారు.






# ఈ నెల 18న సిఓఈ సెట్ ప్రవేశ అర్హత పరీక్ష

- పిటిసి ప్రిన్సిపల్ పద్మావతి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 14:**
ఈ నెల 18వ. తేదీ ఆదివారం రోజు గిరిజన సంక్షేమ ప్రతిభ గురుకుల (కళాశాల) లో ఇంటర్ అడ్మిషన్ కొరకై అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు టీటీడబ్ల్యూఆర్ జేసీ (పీటీజీ, బాలుర) మన్ననూర్ ప్రిన్సిపాల్ పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్ష సెంటర్ కోడ్ 241802 ద్వారా 384 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల /కళాశాల సెంటర్ కు కేటాయించబడిన విద్యార్థులు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలలోపు పరీక్ష సెంటర్ కు చేరుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్య ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాల్ టికెట్స్, ప్యాడ్, బ్లాక్ లేదా బ్లూ పెన్ ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. 10 గంటల 10 నిమిషాల వరకు విద్యార్థు లకు అనుమతి ఉంటుందన్నారు. ఇట్టి విషయంను దృష్టిలో వుంచుకుని ఎనిమిది గంటల వరకు పరీక్ష కేంద్రం వరకు చేరుకునే విధంగా రాగలరని కోరారు. అలాగే, పరీక్ష కేంద్రానికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమన్నారు. ప్రతి ఒక్కరూ పైన తెలిపిన విధంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలన్నారు.

## చేవెళ్ల ఏసీపీ కిషన్‌ను కలిసిన దీపక్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**
కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరిగిన సాధారణ బదిలీ ల్లో భాగంగా చేవెళ్ల ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన కిషన్ ను నాగవరం కు చెందిన దీపక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించిన కిషన్ ఇక్కడి ప్రాంత వాసులకు చాలా సుపరిచితులు. కొత్తకోట సిఐ గా మహబూబ్నగర్ డిఎస్పీగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. అంతేకాకుండా కొత్తకోట సర్కిల్ పరిధిలో కందూర్, కొమిరెడ్డిపల్లి వంటి పలు గ్రామాల్లో కొలువై ఉన్న పురాతన ఆలయాలకు దాతల నుంచి విరాళాలు సేకరించి ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చారు. వృత్తిరీత్యా నిక్కచ్చిగా ఉండే ఆయన మానవ సంబంధాల విషయంలో చాలా మానవతా దృక్పథంతో వ్యవహరిస్తాడు. అందుకే ఆయనకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలామంది ఆప్తులు, సన్నిహితులు ఉన్నారు. ఇందులో భాగంగానే కొత్తకోట సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించిన సమయంలో నాగవరం గ్రామానికి చెందిన దీపక్ అడ్డాకుల మండలం గుడిబండ కు చెందిన రాజశేఖర్ రెడ్డి లు ఆయనకు అత్యంత సన్నిహితంగా మెలిగే వారు. ఈ నేపథ్యంలోనే కిషన్ చేవెళ్ల ఏసీపి గా బాధ్యతలు తీసుకోవడంతో వారు ఆయన కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



## డిఆర్డిఓ యాదయ్యకు పంచాయతీరాజ్
# ఉద్యోగుల సన్మానం

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**
వనపర్తి జిల్లా ప్రజా పరిషత్ కు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమి తులైన యాదయ్యను పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు బుధవారం ఆయన కార్యాలయంలో శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టుమీది భాను ప్రసాద్ మాట్లా డుతూ మినిస్టీరియల్ ఉద్యోగుల తరపున మీకు అండగా ఉంటామని తెలిపా రు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులకు అందే విధంగా తాము కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రవి నారాయణ లక్ష్మి కాంత్ రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి సునీత పరమేశ్వర్ రెడ్డి రాఘవ ఇబ్రహీం శ్రీకాంత్ సుజాత ఇలియాస్ అర్చన షాహిని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమందడి ఎస్సైకి ఘన సన్మానం

**పెద్దమందడి (నేటి ఫోకస్ న్యూస్):**
పెద్దమందడి పోలీసు స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై శివ కుమార్‌ను బజరంగ్దళ్ కార్యకర్తలు బుధవారం ఘనంగా సన్మానించారు. జగత్ పల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ నేతృత్వంలో పలువురు బజరంగ్దళ్ కార్యకర్తలు ఎస్సై శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బజరంగ్ దళ్ తరపున చేపట్టే కార్యక్రమాలకు మీ సహకారం మాకు ఉండాలని ఎస్సై శివకుమార్ ను కోరారు. తాము చేసే ఏ కార్యక్రమం అయినా శాంతి యుతంగా చేస్తామని ఎలాంటి మత విద్వేషాలకు తావు లేకుండా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామని ఆయనకు తెలిపారు. కార్యక్రమంలో అశోక్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పాన్ ఇండియా రేంజ్‌లో ఇస్మార్ట్ శంకర్-2

మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. లైగర్ తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్‌కు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి. ఇప్పుడు అప్‌డేట్ విషయంలో మాత్రం సైలెంట్‌గా ఉన్నారు. లైగర్ తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు.దీంతో నెక్స్ట్ తో టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్... హిట్ ఫార్ములాకు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. కానీ ఇంత వరకు ప్రమోషన్స్ మాత్రం స్టార్ట్ చేయలేదు టీమ్. పాన్ ఇండియా రిలీజ్ అంటే మినిమమ్ నెలన్నర ముందు నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ అవ్వాలి. కానీ డబుల్ ఇస్మార్ట్ టీమ్ మాత్రం ఇంత వరకు ఆ ఊసే ఎత్తటం లేదు. అసలు షూటింగ్ స్టేటస్ ఏంటన్న విషయంలో కూడా క్లారిటీ లేదు. మరి ఇప్పటికైనా పూరి టీమ్ ప్రమోషన్స్ షురూ చేస్తుందేమో చూడాలి.






## ఓజీలో భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉంది..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఓజి'. సాహో దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో చాలా కాలం తర్వాత పవన్ కల్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. అంతే కాదు ఈ మూవీ బ్యాక్డ్రాప్, నటీనటుల ఎంపిక వంటి చాలా విషయాలు ఎంతో ఇంట్రెస్టింగ్గా ఉన్నాయి. పవన్ కెరీర్లోనే 'ఓజి' మూవీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది.అలాగే పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే.సల్మాన్ ఖాన్ 'టైగర్ 3'లో విలన్‌గా నటించి మెప్పించిన ఇమ్రాన్ ఇప్పుడు ఓజీలో నటిస్తుండటంతో సినిమాకు మరింత బజ్ క్రియేట్ అయ్యింది. అయితే తాజాగా అతడు ఓ బాలీవుడ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఓజీ మూవీ షూటింగ్ విశేషాలను పంచుకున్నాడు. ఈ మేరకు ఇమ్రాన్ హష్మీ మాట్లాడుతూ.. ఓజీ మూవీలో భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ ఈ సందర్భంగా సౌత్ ఫిలిం మేకర్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. బాలీవుడ్ తో పోలిస్తే దక్షిణాది దర్శక-నిర్మాతలు చాలా ముందున్నారని, వాళ్లు చాలా క్రమ శిక్షణతో పనిచేస్తారన్నారు. అందుకే సౌత్ సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయంటూ దక్షిణాది మూవీ మేకర్స్ పై ఇమ్రాన్ ప్రశంసలు కురిపించాడు.ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. "బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ కంటే సౌత్ ఫిల్మ్ మేకర్స్ చాలా క్రమశిక్షణతో ఉంటారు. సినిమా కోసం వారు ఖర్చు చేసే ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. హిందీ సినిమాల్లో అలా కాదు. సినిమా కంటే కూడా నటీనటులకి ,ఇతర వాటికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అలా సినిమాకు పెట్టే డబ్బు చాలా వృధా అవుతుందనేది నా అభిప్రాయం. అలాగే, వీఎఫ్ఎక్స్ వర్క్‌తో పాటు పాత్ బ్రేకింగ్ కథల విషయానికి వస్తే.. దక్షిణాది చిత్రనిర్మాతలు బాలీవుడ్ కంటే ముందున్నారని చెప్పుకొచ్చారు..



# అధితిరావ్ హైదరి క్యూట్ ఫొటోస్..

అదితి రావు హైదరి.. చెలియాతో హీరోయిన్‌గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. ఆతర్వాత సమ్మోహనం తో సూపర్ హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ చిన్నది. అదితి రావు హైదరి.. చెలియాతో హీరోయిన్‌గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. చూడ చక్కని రూపంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్‌లో పలు సినిమాల్లో నటించినప్పటికీ చెలియాతో మంచి క్రేజ్ సొంతం చేసు కుంది అదితి రావు హైదరి. ఆ తర్వాత ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వం వహించిన సమ్మోహనంతో తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో సుధీర్ బాబు హీరోగా నటించాడు. మొదటి అయినా తెలుగులో చక్కగా మాట్లాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది అదితి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ చిన్నది. సమ్మోహనం సూపర్ హిట్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా వరుణ్ తేజ్ తో అంతరిక్షం, నాని , సుధీర్ బాబు మల్టీస్టారర్ వి, శర్వానంద్, సిద్దార్థ్ మల్టీస్టారర్ మహాసముద్రంలాంటి లు చేసింది కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది అదితి రావు హైదరి. తమిళ్ లోనూ ఇప్పుడు ఈ చిన్నది పెద్దగా కనిపించడం లేదు'. అక్కడ హే సినామిక అనే లో నటించింది. ఈ లో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. అలాగే కాజల్ అగర్వాల్ మరో హీరోయిన్ గా నటించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. సోషల్ మీడియాలో అదితి షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. చీరకట్టుతో పాటు మోడ్రన్ డ్రస్సుల్లోనూ అదరగొడుతుంది ఈ అమ్మడు. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది అదితి రావు హైదరి. చీరకట్టులో ఈ అమ్మడి అందం మరింత ఎక్కువైంది అంటున్నారు ఫ్యాన్స్. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ వస్తున్నాయి.





# 'మిస్టర్ బచ్చన్' నుంచి పోస్టర్ విడుదల

'మాస్ మహారాజా' రవితేజ హిట్, ఫ్లాఫ్‌లతో సంబంధం లేకుండా సినిమా మీద సినిమా చేసుకుంటూ జెట్ వేగంతో దూసుకుపోతున్నారు. రవితేజ నటించిన 'ఈగల్' సినిమా తాజాగా విడుదలై థియేటర్లలో దూసుకుపోతుం ది. ఈగల్ హిట్ ఎంజాయ్ చేస్తున్న రవితేజ.. అదే ఊపులో తన తదుపరి సినిమా 'మిస్టర్ బచ్చన్' షూటింగ్‌లో బిజీ అయిపోయారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా తాజాగా కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. నేడు 'వాలెంటైన్ డే' సందర్భంగా ఈ చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ వదిలారు. రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్న రొమాంటిక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అయింది. 'రవితేజ గట్టిగానే పట్టుకున్నాడే' అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మిస్టర్ బచ్చన్‌కు 'నామ్ తో సునా హోగా' అనేది ట్యాగ్‌లైన్. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన లుక్‌తో కనిపించనున్నారని, ఆయన కెరీర్‌లో 'మిస్టర్ బచ్చన్' సినిమా ప్రత్యేకంగా అవుతుందని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు.

